www.suryaa.com

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శనివారం 8 జూన్ 2024

పేజీలు : 8

## విద్యుతాఘాతంతో రెండు ఆవులు మృతి : కన్నీరు మున్నీరైన రైతు కుటుంబం



షాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 07) : కరెంట్ వైర్ కు తగిలి రెండు ఆవులు మృతి చెందిన ఘటన షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో చోటుచేసుకుంది.రైతు పొట్టిగారి నర్సింలు చెప్పిన వివరాల ప్రకారం.. పొలం దగ్గర ఆవులు మేపుతున్న సమయంలో భారీ వర్షం రావటంతో ఆవులను ఇంటికి కొట్టుకొస్తున్న క్రమంలో మార్గమధ్యమంలో ఐడియా టవర్ దగ్గర కరెంట్ పోల్ కు ఉన్న వైర్ కు తగిలి రెండు ఆవులు చనిపోయాయని అన్నాడు. కరెంట్ షాక్ వచ్చిన సమయంలో తాను ఆవులకున్న తాళ్లను కోసి వేస్తుండగా తనకు కూడా షాక్ తగిలిందని వివరించాడు.తను పేద రైతునని ఆవుల పైనే జీవనం కొనసాగిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. కరెంట్ అధికారులు వెంటనే స్పందించి తనకు ఆర్థిక సాయం చేయాలని వాపోయాడు.

### గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో

## పొరపాట్లకు తావివ్వొద్దు

**అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 07) : గ్రూప్-ఎ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులందరు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ జూన్ 9న నిర్వహించే గ్రూప్-ఎ ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు (93) కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 55 వేల 692 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, లైజన్ అధికారులు పరీక్ష నిర్వహణలో తమకు కేటాయించిన విధులు పూర్తి బాధ్యతతో నిర్వహించాలన్నారు. పరీక్ష మిగతా 2లో

### ఆమనగల్లు మున్సిపాలిటీ...

# అభివృద్ధికి ఆమడ దూరం

- వర్షం పడితే చాలు జలమయంగా రోడ్లు
- చినుకు పడితే చాలు జలమయంగా రోడ్లు
- మురికి కూపాలుగా కాలనీలు
- నీరుగారుతున్న మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం
- కంపుకొడుతున్నా... కన్నెత్తి చూడని అధికారులు
- గ్రామ పంచాయతి నుండి మున్సిపాలిటీగా మార్చితే అభివృద్ధి జరుగుతుందనుకున్న ప్రజలకు తీవ్ర నిరాశ
- మున్సిపాలిటి అధికారుల అలసత్వంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలంటున్న స్థానికులు
- నెవ్వర్ బిఫోర్.. నెవ్వర్ ఆఫ్టర్.! అంటూ స్థానికుల సెటైర్లు







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 07) : మేజర్ గ్రామపంచాయతి నుండి నగరపాలక సంస్థగా మారితే తమ పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశపడ్డ ఆమనగల్లు మున్సిపాలిటి ప్రజలకు అధికారుల పని తీరుతో తీవ్ర నరాశే ఎదురవుతున్నది. ఇంటి టాక్స్‌లు మొదలు వివిధ పన్నుల రూపంలో మున్సిపాలిటికి వేల రూపాయలు చెల్లిస్తున్నా... స్థానికంగా ఉండే ఉన్నతాధికారి ఉదాసీనత, ఉద్యోగుల అలసత్వం మూలంగా అభివృద్ధికి నోచుకోకపోగా సమస్యలు మరింత అధికమవుతున్నట్లు స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వివరాల్లోకి వెళితే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మేజర్ గ్రామపంచాయతిగా ఉన్న ఆమనగల్లు పట్టణం గత బీఆర్ఎస్ ప్రభుత్వహాయంలో 2018 ఆగస్టులో మున్సిపాలిటిగా రూపాంతరం చెందింది. కాగా 15 వార్డులు, 25 వేల 530 మంది జనాభా కలిగిన ఈ మున్సిపాలిటిలో ఇంటి పన్నులు, ఇతర టాక్స్‌ల వసూళ్ళపై ఎనలేని శ్రద్ధచూపుతూ ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుధ్య, రహదారి, విద్యుత్తు మిగతా 2లో

# పనిచేయని అధికారులు మాకొద్దు?

- ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్
- నల్లవెల్లి సెక్రటరీ రామకృష్ణారెడ్డి పనితీరుపై తీవ్రమైన ఆరోపణలు
- వెంచర్లలో 10% లేఅవుట్ బోర్డు పెట్టాలి
- కరెంటు సమస్యలపై ఏఈని నిలదీత



యాచారం, మేజర్‌న్యూస్ (జూన్ 07) : యాచారం మండల సర్వసభ్య సమావేశం యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతనతో సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. సమావేశ అనంతరం... ప్రజా సమస్యలపై సమీక్షించగా మండలంలో గునుగల్ లో గ్రామకంఠంలో ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వరా? ఎంపీఓ ఉమారాణిపై వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. గడ్డ మల్లయ్య గూడెం గ్రామపంచాయతీలలో సెక్రెటరీల పనితీరుపై పలు ఆరోపణలు చేశారు.. మరి ప్రైవేటు వ్యక్తులకు రాగానే పర్మిషన్లు ఇస్తున్నారు. సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సెక్రటరీలు డబ్బుల కోసం పనిచేస్తున్నారని అధికారుల పై ఆయన మండిపడ్డారు.

ఎంపీ ఓ మాట్లాడుతూ... సమావేశంలో వచ్చినటువంటి ఆరోపణలు అధికారులందరూ సమీక్షించుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ... సెక్రటరీ కందుల రామకృష్ణారెడ్డి పని సరిగా లేదని, ప్రజలకు అందుబాటులో ఉండడని, ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో , తెలియదని ఆయన ఆరోపించారు. కారోబార్ సెక్రెటరీ మధ్య సమన్వయం లేదని వారి పనితీరుపై సమీక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నల్లవెల్లి సెక్రెటరీ కారోబార్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు అంటే లెక్క చేయని సెక్రటరీ మాకెందుకని అధికారులను ప్రశ్నించారు. (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన జిల్లా జంగయ్య రోజు కూలి పని చేసేవాడు. అలాంటి వ్యక్తులకి పని చేయలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు డిడి కట్టిన ఇప్పటికీ కరెంటు పోల్స్ ఇవ్వలేదని విద్యుత్ అధికారి సందీప్ కుమార్ పై విమర్శ చేశారు. వెంచర్లలో పోల్స్ వెంటనే ఎట్లా వస్తాయని వారు అడిగారు. అధికారుల దగ్గర సమాధానం లేకపోయింది. డబ్బులు ఉన్న వాళ్ళకి ప్రభుత్వ పనులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. పనిచేయని అధికారులు మాకెందుకు, వెళ్ళిపోతే పొండి, సమావేశంలో సూటిగా మాట్లాడారు. అధికారులందరూ తర్జనపర్జన పడ్డారు. ఎంపీపీ కొప్పు సుకన్య మధ్యలో జోక్యం చేసుకొని వెంచర్ల లో గ్రామపంచాయతీకి 10% మిగతా 2లో

### భూ వివాదం పై విసిగిపోయిన వ్యక్తి...

# ఆత్మహత్యా యత్నం

- వెంటనే స్పందించి కాపాడిన యాచారం పోలీసులు
- తూటిలో తప్పిన ప్రాణాపాయం



యాచారం, మేజర్ న్యూస్ (జూన్ 07) : భూ వివాదంపై విస్కీన వ్యక్తి యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యాయత్నం పాల్పడినట్లు సంఘటన చోటు చేసుకుంది. గురువారం వివరాలలోకెళితే మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన సపవత్ బిక్కు తన భూమిని గత రెండు సంవత్సరాల నుండి కబ్జా చేసి తన పాలివాళ్లు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుతుండగా మాటకు మాటకు పెరిగి వాగ్వాదానికి చోటుచేసుకుంది. అంతకుముందే ఆ వ్యక్తి డిజిల్ తెచ్చుకొని పక్కన పెట్టుకున్నాడు. బిక్కు పెద్ద మనుషుల సమక్షంలోని డీజిల్ పోసుకొని యాచారం పోలీస్ స్టేషన్ లోకి ప్రవేశించాడు. వెంటనే స్పందించిన యాచారం పోలీసులు వాటర్ పైప్ లైన్ తో నీటితో కడిగి పోలీస్ కార్యాలయంలోకి తీసుకెళ్లారు. బాధితులతో మాట్లాడి కేసు నమోదు చేసుకున్నట్లు తెలిసింది.

# ఆమనగల్లు మున్సిపాలిటీ... అభివృద్ధికి ఆమడ దూరం

**మొదటిపేజీ తరువాయి...** తదితర మౌళిక వసతుల కల్పనలో మాత్రం ప్రస్తుత కమీషనర్, ఇతర అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారన్న విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. అధికారుల సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రధానంగా ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీల రహదారులు జలమయంగా మారి మురికి కూపాలను తలపిస్తున్నాయి. మరోవైపు పట్టణంలోని నివాసగృహాల మధ్య పందుల స్వైరవిహారంతో తీవ్ర దుర్గంధంతో పాటు దోమల బెడద అధికమైనట్లు కాలనీల ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం ఆరంభంలోనే పరిస్థితి ఇలా వుంటే ఇక పూర్తి వర్షాకాలంలో పరిస్థితులు ఇంకెలా ఉంటాయోనని స్థానికులు బెంబేలెత్తుతున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటి ముఖద్వారం తూర్పున మాడ్గుల రహదారిలో వర్షాకాలంలోనే కాకుండ యేడాది పొడవునా ఇండ్లనుండి వెలువడే మురుగునీరు ప్రధాన రహదారిపై నిలిచి వాహన దారులు, పాదచారుల రాకపోకలకు సైతం ఇబ్బందిగా మారింది. ఇంటికి వచ్చే చుట్టాలకు మంచినీటితో స్వాగతం పలికే ఈ రోజుల్లో ఆమనగల్లు మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యం మూలంగా మాడ్గుల వైపు నుండి ఆమనగల్లుకు వచ్చేవారికి మురుగునీటితో స్వాగతం పలికే దుస్థితి దాపురించినట్లు ప్రజలు మండిపడుతున్నారు. అదేవిధంగా అధికారుల ఉదాసీనత మూలంగా గతంలో ఈ మురునీటిలో రోడ్డు కనిపించక బైక్ పై వస్తున్న ఓ వ్యక్తి పాల వాహనం కిందపడి దుర్మరణం చెందడం గమనార్హం. అదే విధంగా ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో అభివృద్ధి గురించి అధికారుల పట్టింపులేనితనంతో మట్టిరోడ్డు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి చిత్తడిగా మారి రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అదే విధంగా స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి నుండి సాయినగర్, బుడగజంగాల కాలనీ, శాంతినగర్, గుర్రంగుట్ట కాలనీలకు వెళ్ళే ప్రధాన రహదారిని గతంలో రెండు పర్యాయాలు సి.సిగా మార్చినప్పటికి నాణ్యత లోపించి పూర్తిగా గోతులమయంగా మారి మట్టిరోడ్డును తలపిస్తున్నది. ఈ రహదారిలో యేడాది పొడవునా గోతుల్లో నీరు నిలిచి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా ప్రేమ్‌కాలనీ, ఆదర్శనగర్ కాలనీతో పాటు పట్టణంలోని వివిధ కాలనీలలో సిసి రోడ్లు లేక ప్రజలు వర్షాలకు మురికి కూపాలను తలపించేలా మారే మట్టిరోడ్లపై రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాగా మున్సిపాలిటి అధికారులు మాత్రం స్థానిక ప్రజల నుండి యేడాది వేల రూపాయలు వివిధ టాక్స్‌ల రూపంలో దండుకుంటున్నా వారికి అవసరమైన మౌళిక వసతులు కల్పించకుండ ఆ నిధులు ఏం చేస్తున్నారన్నది అంతుచిక్కడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటి అధికారులు అభివృద్ధికి చేస్తున్న కృషి, సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను చూస్తున్న స్థానిక ప్రజలు, వర్తక వాణిజ్యకేంద్రాల నిర్వాహకులు, యువజన సంఘాలు అబ్బబ్బా మున్సిపల్ అధికారుల పనితీరు నెవ్వర్ బిఫోర్.. నెవ్వర్ ఆఫ్టర్ అంటూ సెటైర్లు వేసుకుంటూ... నవ్వుకుంటున్నారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

**రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 7) ః ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల కోడ్ ఉండడం వల్ల పర్యావరణ దినోత్సవం జూన్ 5న ప్రభుత్వ కార్యక్రమం చేపట్టలేదన్నారు. చెట్లు నరకడంతో కాలుష్యం ఏర్పడి సమస్త ప్రాణకోటి, వృక్షజాతులు ప్రమాదంలో పడ్డాయన్నారు. కాలుష్యం పెరిగిపోతుండటం వల్లే భూతాపం పెరిగి ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. చెట్లు నరకడం, అడవులు అంతరించిపోవడం వల్ల పర్యావరణానికి తీరని ముప్పు వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రభుత్వం బాధ్యత ఎంత ఉందో ప్రతి మనిషి బాధ్యత కూడా అంతే ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలుంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. చెట్లు పెంచడం వల్ల మంచి వాతావరణంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. చెట్లను నరకడం మహాపాపమని, చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని ఇచ్చిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సోసైటి చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, డైరెక్టర్ శివరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదిరెడ్డి, నరేందర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఆశోక్, పురాన్‌దాస్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నర్సింలు, రమేష్‌గౌడ్, చామంతి రమేష్, జబ్బార్ తదితరులు ఉన్నారు.

# మాడ్గుల మండలంలో అట్టహాసంగా జయశంకర్ బడిబాట

- ఎంఇఓ సర్ధార్‌నాయక్ ఆధ్వర్యంలో అవురుపల్లి,నల్లవారిపల్లి, ఇర్విన్ గ్రామాల్లో అవగాహన ర్యాలీలు
- కార్యక్రమంలో పాల్గొన్న ఇర్విన్ ఎంపిటిసి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 07): మాడ్గుల మండలంలో శుక్రవారం మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవురుపల్లి, నల్లవారిపల్లి, ఇర్విన్ గ్రామాలలోని మండలపరిషత్ ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో పాటు ఇర్విన్ ఎంపిటిసి కొప్పుల తిరుపతమ్మవెంకటయ్యగౌడ్‌లతో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న తెలుగు, ఆంగ్లమాధ్యమాల బోధన, అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే లభించే నాణ్యమైన విద్య, ఏకరూప దుస్తులు, ఉచిత పుస్తకాలు, పుష్టికరమైన మధ్యాహ్నం భోజనం తదితర అంశాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మాడ్గుల మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎంఇఓ సర్ధార్ నాయక్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నిమిత్తం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీగావించారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, అవురుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగార్జున, సింహాచలం, శ్రీధర్, అనురాధ, కృష్ణ.,రాజు, శ్రీశైలం, లత,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్యనారాయణ, నల్లవారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహ్మదాబేగం, ఉపాధ్యాయినీ జీవిత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగిల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో పొరపాట్లకు తావివ్వొద్దు

**మొదటిపేజీ తరువాయి...** విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని, తరువాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలని, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తోపాటు టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ గిరిధర్, సైబరాబాద్ ఏసీపీ మురళి కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని అధికారులు మాకొద్దు?

**మొదటిపేజీ తరువాయి...** లేఔట్‌తో బోర్డు పెట్టాలని ఎంపీ ఓ కు మరియు సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు. లేకపోతే ప్రజా ప్రతినిధ జోక్యం చేసుకొని వెంచర్ల లోకి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. అధికారులు నిరంతరం ప్రజా సమస్యలపైన దృష్టి సారించాలని సమావేశంలో హెచ్చరించారు. మిషన్ భగీరథ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో పల్లె దవాఖానలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వానకాలం పంటలకు కావలసిన ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మరియు యాచారం, మాల్ లో కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటాయని మండల వ్యవసాయ శాఖ సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఎంపిటిసిలు తాండ్ర లక్ష్మమ్మ. ఇస్త్రాత్ బేగం. సూపర్డెంట్ శైలజ. ఏపీవో లింగయ్య. అంగన్వాడి సూపర్వైజర్. ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థిని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 07) : వైద్య విద్య ప్రవేశానికి నిర్వహించిన నీట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఆమనగల్లు పట్టణానికి చెందిన పాపిశెట్టి అరవింద్, కళ్యాణి దంప తుల కూతురు పాపిశెట్టి దుర్గను ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘం నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించా రు. దుర్గ నీట్ పరీక్షల్లో 720 మార్కులకు గాను 637 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ మరింత పట్టుదలతో విద్యాభ్యాసం గావించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినినీ సన్మానించిన వారిలో ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు పాపిశెట్టి శ్వేత, వాసవి ఎడ్యుకేషన్ అధ్యక్షులు మండెం చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి కుమారస్వామి, డాక్టర్ బికుమండ్ల శ్రీనివాస్, బిక్కు మండ్ల నర్సింహ్మా, నటరాజ్ యాదయ్య, ఆకుతోట శ్రీనివాస్, అర్థం లక్ష్మయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ దుకాణదారులు విధిగా రైతులకు బిల్లులు ఇవ్వాలి

## - మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 07) : ఆమనగల్లు మండలంలోని అధీకృత ఫెర్టిలైజర్స్ సీడ్స్ పెస్టిసైడ్స్ దుకాణాలను వ్యవసాయ అధికారిని శుక్రవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విత్తనాలకు సంబంధించిన నిలువలను, ఇన్వాయిస్‌లను ఫెర్టిలైజర్ నిలువలను ఈ పాస్ ద్వారా అమ్మకాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన సరుకుకు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని స్టాక్ బోర్డును ప్రతిరోజు అప్డేట్ చేయాలని విత్తనాలను అధిక ధరలకు అమ్మినచో కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి, డీలర్లు చంద్రశేఖర్, రవి, చంద్రమౌళి, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో భారీ వర్షం

## - రోడ్లపైకి చేరిన వరద నీరు - స్థంభించిన రాకపోకలు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 07) : ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. పట్టణంలో కురిసిన భారీ వర్షంతో పలు కాలనీలు జలమయమయ్యాయి. వీధుల్లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదాచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డులలో భూగర్భ డ్రైనేజీలు నిండుకోవడంతో నివాసాల మధ్య వర్షపు నీరు చేరి పలు కాలనీల రహదారులు వర్షంనీటి తాకిడికి కొట్టుకుపోయి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.అదేవిధంగా పలు కాలనీలలో సిసి రోడ్లు ఉన్నా వర్షపు నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# జూన్ 9న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

**● కమిషన్ మార్గ దర్శకాల ప్రకారం పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి ● అదనపు కలెక్టర్‌లు అభిషేక్, విజయేందర్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 07)ః తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశపు మందిరంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 105 సెంటర్ ఉన్నాయని,69727 మంది విద్యార్థిని,విద్యార్థులు ఈ పరీక్షలు హాజరవుతున్నారని తెలిపారు. 105 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, జాయింట్ కస్టోడియన్ ఆఫీసర్స్ 7, స్ట్రాంగ్ రూమ్స్ 7, రూట్స్ 18,రూటు ఆఫీసర్స్ 18 మంది, ఫ్లయింగ్ స్కాట్స్ 22 మంది, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, 276, అబ్జర్వర్స్105 మంది నియమించడం జరిగిందని అన్నారు. జూన్ 9న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా , అతి జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కేంద్రాల్లో సిట్టింగ్ అరేంజ్మెంట్ వసతులను పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రానికి ప్రశ్నాపత్రాలు, అనంతరం పరీక్ష కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్కు తరలించడంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ బందోబస్తు తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలి అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో మూడు గంటల పాటు జిరాక్స్ సెంటర్లను పూర్తిగా మూసి వేయించాలన్నారు. ఆడ,మగ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలన్నారు. 100% బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. మాలు ప్రాక్టీస్కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండావిద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్నిజూ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలని, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. పరీక్ష సమయంలో ఏలాంటి తప్పులు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష రోజున ప్రతి సెంటర్ ను మూడుసార్లు పరిశీలించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతి ఉంటుందని ఉదయం 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనను పరీక్ష హాల్లోనికి అనుమతించబడదని తెలిపారు .పరీక్ష కేంద్రం మెయిన్ గేటు ఉదయం 10 గంటలకు మూసి వేయబడుతుందని తెలియజేశారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒక్కరోజు ముందుగా తమ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హ్యాండ్ బ్యాగులు, అనుమతించబడదని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగింపబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు పాటించాలి అని కోరారు. అభ్యర్థులు ఆందోళనకు గురి కావద్దని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నాపత్రాన్ని భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను సన్నద్ధం చేయాలని జిల్లాకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నాపత్రాలు చేరుకుంటున్నందున వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫీసర్స్,రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 07) :తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కలిశారు. శామీర్‌పేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బాగా కష్టపడి పార్టీ పటిష్టానికి కృషి చేయాలని నాయకులకు కేసీఆర్ సూచించారు. నాయకులు కార్యకర్తలు ముందుండి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండ కట్టాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో చోరీ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 07) : గుర్తుతెలియని దుండగులు గుడిలో చొరబడి దొంగతనం చేసిన సంఘటన షామిర్ పేట మండలంలోని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల పేర్కొన్న వివరాల ప్రకారం లాల్ గడి మలక్ పేట గ్రామంలోని మెయిన్ రోడ్డు వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గుర్తుతెలియని దొంగలు గురువారం అర్ధరాత్రి గుడిలోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు. సుమారు కేజీ వెండి దొంగతనం జరిగినట్లు ఆలయ పూజారి మనోహర్ తెలిపారు. దొంగతనంకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ లను పోలీసులు పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పదవీకాలం ముగుస్తున్న పెండింగ్ బిల్లులు రాలే

**● ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలి**

**● ఆవేదన వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు**



**సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నర్సింహులు**

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 07)ః మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా చేసిన పనులకు బిల్లులు రాలేవని మిగిలి ఉన్న పనులను పూర్తి చేయించాలని స్కూల్ టీచర్లు విన్నవించుకుంటున్నారని చేసిన పనులకు బిల్లులు రాలేదని,మా పదవీకాలం పూర్తి అవుతుంది కానీ బిల్లులు రావడంలేదని ప్రభుత్వం పెండింగ్ బిల్లులను ఇవ్వాలని నాగారం ఎంపీటీసీ శ్వేతా నరోత్తం రెడ్డి సభా దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాబుసింగ్ సమావేశానికి హాజరు కాకపోవడంతో అధికారులు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు సెలవులు ముగించుకొని ప్రారంభం కానున్న నేపథ్యంలో వాటిలో మౌలిక సదుపాయాలు విద్యార్థులకు కల్పించాల్సింది. అందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాఠశాలలకు మరమ్మతులు చేయిస్తుంది. గ్రామాలలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అధికారులకు ఎంపీడీవో నర్సింహులు సూచించారు. ఇవన్నీ ఉన్నప్పటికీ ఎంఈఓ వారికి సంబంధించిన ఒక వ్యక్తిని పంపించారు కానీ అతని వద్ద ఎలాంటి సమాచారం లేకుండానే సమావేశానికి రావడంతో ప్రజా ప్రతినిధులు అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పశువైద్యాధికారులు, ఆర్ఎంబి అధికారులు సమావేశానికి గైహాజరు కావడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు వర్షాకాలం కావడంతో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని నాగారం ఎంపీటీసీ వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ విజయ్, ఎంపీటీసీ లు,ఎంపిఓ షఫీ ఉల్లా ఖాన్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేటలో పార్క్ స్థలం కబ్జా...

**● లే ఔట్ స్థలంలో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ**

**● 1979 లోనే వెంచర్ ● కలెక్టర్ విచారణ జరిపించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి**

**● పోచారం మునిసిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి**



**అదనపు కలెక్టర్ కు పిర్యాదు చెస్తున్న మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 07)ః మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట లో ఎకరం నరకు పైగా (8000 వేల గజాలు).. పార్క్ స్థలం భూమి కబ్జాకు గురైందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ పాలక వర్గం కోరింది. శుక్రవారం మునిసిపల్ పాలక వర్గం ఈ మేరకు కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ను కలిసి వినతి పత్రం సమర్పించింది. అనంతరం వారు పత్రికలకు వివరాలను వెల్లడిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం 1979లో శ్రీ వేంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన వెంచర్ లో ప్రజా ప్రయోజనాల కోసం ఉంచిన 8 వేల గజాల ఖాళీ స్థలానికి సంబంధించి రెండు ఎకరాలకు రెవెన్యూ అధికారులు ఇటీవల కొంత మందికి పాస్ పుస్తకాలు జారీ చేశారని, దీనిపై పూర్తి విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నర్రి కాశయ్య తదితరులున్నారు.

## తొలకరి పలకరింపు.. వ్యవసాయ పనుల్లో అన్నదాతలు



**టేకుల్‌కోడ్ శివారులో పొలంలో పత్తి విత్తనాలు వేస్తున్న కూలీలు**

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 7): తొలకరి వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం కొడంగల్ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. అడపా దడపా వర్షాలు కురస్తుండటంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. కొడంగల్ మండలంలోని పలు గ్రామాల్లో వర్షం పడటంతో రైతులు విత్తనాలు వేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దుక్కులు దున్ని సిద్ధంగా ఉన్న రైతులు ప్రస్తుతం కురిసిన వర్షాలకు కంది, జొన్న, పత్తి విత్తనాలు వేస్తున్నారు.

# వివేక్ వెంకట స్వామికి మంత్రి పదవి ఇవ్వాలి

## వివేక్ సైనిక్ ఫౌండేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు, పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో కీలక పాత్ర పోషించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని వివేక్ సైనిక్ ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధి మోహన్ రావు ,అడ్వైజర్లు ఎంఏ సిద్దికి ,సుధాకర్ ,సభ్యులు సంపత్ తో కలిసి అధ్యక్షుడు కాలకోటి సత్యనారాయణ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతో గడ్డం వెంకటస్వామి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. అటువంటి వారి కుటుంబంలోని మూడోతరానికి చెందిన వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ సైతం ఇటీవల ఎంపీగా గెలిచాడని అన్నారు. వారి కుటుంబం అంబేద్కర్ విద్యాసంస్థలు నెలకొల్పి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. విశాఖ ఫౌండేషన్ తో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు వెల్లడించారు. కనుక గొప్ప రాజకీయ, సామాజిక అనుభవం ఉన్న వివేక్ వెంకటస్వామికి త్వరలో జరగనున్న రాష్ట్రమంత్ర వర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేగల సతీష్ బాబు నియామకం

**సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి - ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి పిలుపు**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సమస్యల పరిష్కరానికి యువ ఐ.ఎన్.టి.యు.సి నేతలు కృషి చేయాలనీ ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి పిలువునిచ్చారు. బషీర్ బాగ్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేగల సతీష్ బాబు ను డా. అంబటి కృష్ణమూర్తి నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ... కార్మికుల సరసమైన జీవన వేతనంతో స్థిరమైన ఆర్థిక వృద్ధి, వృత్తిపరమైన ఆరోగ్య భద్రత, సురక్షితమైన ఉపాధి మరియు అందరికీ సార్వత్రిక సామాజిక రక్షణ వంటి సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి అనేక విజయవంతమైన పోరాటాలు చేసి కార్మికుల హక్కుల రక్షణకు పాటుపడిందని తెలిపారు. దురదృష్టవశాత్తు నేటి నిరంకుశ కేంద్ర ప్రభుత్వ పాలకులు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన చెందారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ట్రేడ్ యూనియన్ నాయకులపైనే ఉందని చెప్పారు. కార్మికుల హక్కుల రక్షణకు దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మించాలని డా. అంబటి కృష్ణమూర్తి పిలువునిచ్చారు. అనంతరం దేగల సతీష్ బాబు మాట్లాడుతూ... ఐ.ఎన్.టి.యు.సి నీ శక్తివంతమైన ట్రేడ్ యూనియన్ గా మార్చి ,నిర్మాణాత్మక పోరాటాలు చేపట్టి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి శ్రద్ధతో కృషి చేస్తామన్నారు. కార్మికుల వేతనాలు, సామజిక భద్రత, పని పరిస్థితులు మరియు ఇతర ఉపాధి పరిస్థితులకు సంబంధించిన సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించి, వాటిని పరిష్కరించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన డా. అంబటి కృష్ణమూర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతూ, తన భుజాలపై వేసిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఐ.ఎన్.టి.యు.సి బలోపేతానికి కృషి చేయడంతోపాటు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడం కోసం అహర్నిశలు పని చేస్తానని సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యదర్శి బి. నాగరాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, నేతలు జేమ్స్, గురు ప్రసాద్ రావు, క్రిష్టా రెడ్డి, వికాస్ సింగ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేగల సతీష్ బాబు నియామకం

**సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి**

**- ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి పిలుపు**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సమస్యల పరిష్కరానికి యువ ఐ.ఎన్.టి.యు.సి నేతలు కృషి చేయాలనీ ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి పిలువునిచ్చారు. బషీర్ బాగ్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేగల సతీష్ బాబు ను డా. అంబటి కృష్ణమూర్తి నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ... కార్మికుల సరసమైన జీవన వేతనంతో స్థిరమైన ఆర్థిక వృద్ధి, వృత్తిపరమైన ఆరోగ్య భద్రత, సురక్షితమైన ఉపాధి మరియు అందరికీ సార్వత్రిక సామాజిక రక్షణ వంటి సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి అనేక విజయవంతమైన పోరాటాలు చేసి కార్మికుల హక్కుల రక్షణకు పాటుపడిందని తెలిపారు. దురదృష్టవశాత్తు నేటి నిరంకుశ కేంద్ర ప్రభుత్వ పాలకులు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన చెందారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ట్రేడ్ యూనియన్ నాయకులపైనే ఉందని చెప్పారు. కార్మికుల హక్కుల రక్షణకు దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మించాలని డా. అంబటి కృష్ణమూర్తి పిలువునిచ్చారు. అనంతరం దేగల సతీష్ బాబు మాట్లాడుతూ... ఐ.ఎన్.టి.యు.సి నీ శక్తివంతమైన ట్రేడ్ యూనియన్ గా మార్చి ,నిర్మాణాత్మక పోరాటాలు చేపట్టి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి శ్రద్ధతో కృషి చేస్తామన్నారు. కార్మికుల వేతనాలు, సామజిక భద్రత, పని పరిస్థితులు మరియు ఇతర ఉపాధి పరిస్థితులకు సంబంధించిన సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించి, వాటిని పరిష్కరించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన డా. అంబటి కృష్ణమూర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతూ, తన భుజాలపై వేసిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఐ.ఎన్.టి.యు.సి బలోపేతానికి కృషి చేయడంతోపాటు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడం కోసం అహర్నిశలు పని చేస్తానని సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యదర్శి బి. నాగరాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, నేతలు జేమ్స్, గురు ప్రసాద్ రావు, క్రిష్టా రెడ్డి, వికాస్ సింగ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలపై వినతి పత్రంఅందజేశారు. . ప్రధానంగా చర్లపల్లి లోని హిందూ ముస్లిం క్రిస్టియన్ మతాలవారికి గ్రేవ్ యార్డ్ నిర్మించాలని గతంలోని ప్రతిపాదనలు పెట్టామని ఎలక్షన్ కోడ్ వల్ల ఇలాంటి పనులు జరగకపోవడం వల్ల జాప్యం జరిగిందని ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ ముగిసినందున గ్రేవ్ యార్డ్ కు అనుమతులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ని కోరారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి సమస్యను వివరించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# వాసాఫౌండేషన్ పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతి సందర్భంగా ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌కు జీవన సాఫల్యప్రతిభాపురస్కారాన్ని ప్రదానం చేసారు. గురుదేవోభవ పురస్కారాన్ని ప్రొ.కోలవెన్ను మలయవాసిని కి ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. డా.కేవీరమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డా.వాసాప్రకాశ్–జె.మీనాక్షి(ఫౌండేషన్ వ్యవస్థాపకులు),మద్దాళి రఘురామ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.ఈ సందర్భంగా కవులు,కథారచయితలను సత్కరించారు .డా.వాణిబండారం, డా.వోలేటి పార్వతీశం, శైలజమిత్ర, గుడిపాటి, పొత్తూరి సుబ్బారావులు అతిథులుగా పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన ఉద్యమ కారులు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మాల మహానాడు తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి నాగరాజు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బీరకాయల మధుసూదన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ కోదండ రామ్ సారును సన్మానించడం జరిగింది. అలాగే ప్రొఫెసర్ కోదండ రామ్ తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకుగా పాల్గొన్న తెలంగాణ మాల మహానాడు యాక్షన్ టీం సభ్యులను కోదండ రామ్ సార్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం సారుకు హృదయపూర్వక ధన్యవాదాలు, యాక్షన్ టీం సభ్యులను ఉద్యమకారులుగా గుర్తించినందుకుగాను జై భీమ్ తెలియజేస్తున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు యాక్షన్ టీం జై భీమ్ యాదగిరి కేసుమొల్ల తలారి గోపాల్, చింత తిరుపతి, నీరటి మహేష్, పావుటూరి నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, మరియు తలారి సైదన్న (సాయి ) పాల్గొనడం జరిగింది.

# యంనంపేట్ శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కాలనీలోని ఓపెన్ స్థలం కబ్జాకు యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### – పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 07) : యంనంపేట్ శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కాలనీలోని పార్కు స్థలం కబ్జాకు యత్నించిన వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు, నాయకులతో కలసి శుక్రవారం విలేకర్ల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ యంనంపేట్ శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కాలనీలోని సర్వే నంబర్ 137, 138లలో 8వేల చదరపు గజాల ఓపెన్ స్థలాన్ని యంనంపేట్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు పాసు పుస్తకాలు తెచ్చుకొని ఓపెన్ స్థలం తమదే అంటూ మున్సిపాలిటీ నుండి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ తొలిగించి జెండాలు నాటి కబ్జాకు యత్నించిన వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం మేరకు దాదాపు 20లక్షలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని, ఇట్టి స్థలంలో చెత్త డంపింగ్ చేయడంతో స్థానికుల పిర్యాదు మేరకు న్యాయ స్థానం సూచన మేరకు అక్కడ చెత్త తొలగించడం జరిగిందని, కోర్టు సహితం మున్సిపాలిటీ ఇతర అవసరాలకు స్థలం వినియోగించుకోవచ్చునని సూచించిందని గుర్తు చేశారు. ఇప్పటికే మున్సిపాలిటీ స్థలం స్వాదీనం చేసకుందని, మున్సిపాలిటీలో కబ్జాలకు గురైన పార్కు స్థలాలను గుర్తించి దశల వారిగా స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పార్కు స్థలాలు కబ్జాకు యత్నిస్తే ఎంతటి వారినై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కబ్జా చేసేందుకు యత్నించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య, ఆకిటి బాల్‌రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, భైర ఐలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 07)ః
మండల పరిధిలోని పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సి.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రోహిత్ రెడ్డి పేరుమీద దేవాలయంలో ప్రత్యేకంగా అర్చన పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా యాలాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తాండూర్ ముద్దుబిడ్డ పైలెట్ రోహిత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వంలో తాండూర్ ప్రాంతానికి అత్యధిక నిధులు తీసుకొని వచ్చి గత 40 సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని చేసి చూపించిన ఘనత మన రోహిత్ అన్నకే దక్కుతుంది అని తెలియజేశారు అలాగే రోహిత్ రెడ్డి కుటుంబానికి భగవంతుని యొక్క ఆశీర్వాదం ఇవ్వాలని బీఆర్ఎస్ మండల నాయకులు భగవంతుని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో తాండూరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంత్తయ్య ముదిరాజ్, జుంటుపల్లి హన్మంత్ రావు, కొకట్ మాజీ ఎంపీటీసీ శంకర్ శరణ్ మాజీ సర్పంచ్లు వెంకటయ్య, రవిగౌడ్,పటేల్ రెడ్డి శుభహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముదాయిపేట్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ గౌడ్,మంత్రి వెంకటయ్య,మెట్లి ఆశన్న, కోస్గి వేంకటేష్, మాజీ ఉప సర్పంచ్ అశోక్, కృష్ణకుమార్ నారాయణ బిఆర్ఎస్ నాయకులు రోహిత్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయం

### – పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 07) : మున్సిపాలిటీ అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ మల్లికార్జున నగర్ కాలనీలో దాతల సహకారంతో దాదాపు 11.50లక్షలతో 750మీటర్ల నిర్మించిన భూగర్భ డ్రైనేజీని శుక్రవారం కొబ్బరికాయ కొట్టి స్థానిక కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి కాశయ్యతో కలసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మల్లికార్జున కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులకు దాతలు ముందుకు రావడం హర్షనీయమని, మున్సిపాలిటీలో పలు కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు బొక్క బుచ్చిరెడ్డి, రామకృష్ణ చారీ, దాతలు వేణు, కృష్ణ గౌడ్, రామకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



దాతల సమాయంతో నిర్మించిన డ్రైనేజీని కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# పిడుగు పడి వ్యక్తి మృతి



రామప్ప (ఫైల్ ఫోటో)

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 10)ః మండలంలోని నాగసర్ గ్రామంలో దాసరి రామప్ప 30 సంవత్సరాలు పొలంలో విత్తనాలు వేస్తుండాగా ఒక్కరిగా వర్షం రావడంతో చెట్టు కిందకి వెళ్లడంతో అప్పుడే ఉరుములు మెరుపు లతో పిడుగు పడి అక్కడి అక్కడే మరణించాడు. మృతి చెందిన రామప్పకు ఒక కొడుకు 4 సంవత్సరాలు ఉన్నాడు. ఉన్నా ఒక్క కొడుకు చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టురు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మకు బోనాలు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 07)ః తాండూరు మండల పరిధిలోని మిట్ట బాస్ పల్లి గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కు మహిళలు బోనాలతో నైవేద్యాలు సమర్పించారు గ్రామంలోని ప్రజలను సుఖ సంతోషాలతో పంట పొలాలలో పంటలు అధిక లాభంతో పంటలు పండే విధంగా చూడాలని అమ్మవారికి కోరికలు కోరారు. గ్రామంలోని మహిళలు డప్పు వాయిద్యాల మధ్య గ్రామ నడిబొడ్డు నుండి మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.



బోనమెత్తిన మహిళలు.

# వివిధ గ్రామాలలో బడి బాట కార్యక్రమం



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 07)ః బడి బాటలో భాగంగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల కిష్టాపూర్ కాంప్లెక్స్ పరిధి లోనిపీస్ పి యస్ పెద్ద తండా, పియస్ బ్రహ్మణ్ పల్లి, పియస్ పీర్లగుట్ట తండా పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాధికారి హరించంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలో ఉన్న అన్ని ఊర్లలో ఉన్న విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు యూనిఫామ్ ఇవ్వడం తో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం వారానికి మూడు సార్లు గుడ్లు రాగి జావాతో పాటు నాణ్యమైన విద్యను ఇవ్వడం జరుగుతుందిఅన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అన్ని పాఠశాలల్లో ఎలక్ట్రికల్ వర్క్, టాయిలెట్స్, మేజర్ మైనర్ రిపేట్స్ మంచి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, చెర్మాన్‌లు అంగన్వాడీ టీచర్లు ,మ్యాజిక్ బస్ టీచర్లుపాలుగోన్నారు.

### మిషన్ భగీరథ టాప్ కనెక్షన్ల సర్వేకు

# ప్రతి ఒక్కరు సహకరించండి

### యంపిడీఓ మహేష్ బాబు



దోమ, మేజర్ న్యూస్ (జూన్ 07)ః దోమ మండలపరిధిలోని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దోమ మండల పరిధిలో ని ప్రతి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి మిషన్ భగీరథ నల్లాలను ఇంటింటికి వెళ్లి నల్ల కనెక్షన్ ఉన్నదా లేదా కనెక్షన్ ఉన్నట్లయితే సరిపడా నీరు వస్తున్నాయ లేదా అనే అంశాలతో కూడిన మిషన్ భగీరథ యాప్ ద్వారా, గ్రామపంచాయతీ సిబ్బంది,ఐకేపీ సిబ్బంది సర్వే చేయడం జరుగుతుంది.సర్వేలో యజమాని ఆధార్ నంబర్,మొబైల్ నెంబర్ ఇంటి ఫోటో నల్ల కనెక్షన్ ఫోటో సర్వేలో భాగంగా అవసరం ఉంటుంది కావున గ్రామ ప్రజలందరు మిషన్ భగీరథ కలెక్షన్ల సర్వేకు సహకరించాలని ఎంపిడిఓ మహేష్ బాబు తెలిపారు.

# జులై 7న వరంగల్లో జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

### మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్

వికారాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 07)ః ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం కాబోతుందని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాదిగల 30సం కళ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా జరుగుతున్న పోరాటం చివరి అంచుకు చేరుకుంది బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు చొరవతో ముందుకు సాగిందని నేతలు తెలిపారు. అదే విధంగా మాదిగ దండోరా ఉద్యమం జులై 7నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తూన్న వేల వరంగల్ జిల్లా వేదికగా లక్షలాది మంది మదిగలతో ఆత్మగౌరవ కవాతు నిర్వహించనున్నమని జూన్ 1న ఆంధ్ర ప్రదేశ్ చీరల వేదికగా జరిగిన ఎంఆర్పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు అందులో భాగంగా నేడు ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించుకునీ ఈ సమావేశనికి జిల్లా నాయకత్వం అందరూ పాల్గొన్నారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్లో లెగో ప్లేగ్రౌండ్

## జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు - 5 నుంచి 14 ఏళ్ల పిల్లలకు అవకాశం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వేసవిలో పిల్లలలో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా నెక్సస్ హైదరాబాద్ మాల్లో లెగో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే గ్రౌండ్ జూన్ 7 నుంచి 16వ తేదీ వరకు ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు తెరిచి ఉంటుంది. 5 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ ఈ ప్లేగ్రౌండ్లోకి అవ కాశం ఉంది. హైదరాబాద్ మాల్లో ఆడేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు వేసవి సెలవులు ఉత్తమ సమయం. ఆట అనేది కేవలం విశ్రాంతి కోసం మాత్రమే కాదు. ఇది ఒక సూపర్ పవర్. పిల్లలలో ఉత్సుకతను పెంచుతుంది. జీవితకాల అభ్యాస అనుభ వాలను అందిస్తుంది. లెగో బ్రిక్స్ పిల్లలలో సృజనాత్మకతను పెంచుతుంది. పిల్లలు ఔత్సాహిక వ్యోమగామి అయినా, సూపర్ హీరో అభిమాని అయినా, వర్ధమాన శాస్త్రవేత్త అయినా, హ్యారీ పోటర్ ప్రేమికుడు అయినా ఈ ప్లే గ్రౌండ్ ప్యాషన్ జోన్లు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక దాన్ని అందిస్తుంది. సైన్స్, టెక్నాలజీ ఔత్సాహికులు లెగో స్టెమ్ ల్యాబ్ని అన్వేషించవచ్చు. నెక్సస్ హైదరాబాద్ మాల్లోని ఈ సంవత్సరం లెగో ప్లేగ్రౌండ్లో ఎన్నో ఆహ్లాదకరమైన విషయాలు ఉన్నాయి. ఫ్రెండ్స్ జోన్తో స్పేస్ సిటీ.. పిల్లలు సరికొత్త స్పేస్ బేస్ రూపొందించడానికి అవకాశం పొందుతారు. సూపర్ హీరో స్క్వాడ్ జోన్.. పిల్లలు తమ స్పేస్ బేస్ను చెడు శక్తుల నుంచి రక్షించుకోవడానికి, ఇష్టమైన నిన్జాస్, హ్యారీ పోటర్, స్టార్ వార్స్, మార్వెల్, డీసీ నుంచి సూపర్ హీరో స్పేస్షిప్స్, యాక్షన్ మెచ్చు మరిన్నింటితో నిండిన సూపర్ హీరో స్క్వాడ్ను నిర్మించే అవకాశాన్ని పొందుతారు. ఎక్స్ప్లోరర్స్ జోన్.. పిల్లలు తమకు ఇష్టమైన స్పేస్ ఎక్స్ప్లోరేషన్ వెహికల్స్ స్క్వాడ్ను నిర్మించవచ్చు. ఇక లెగో గుడ్డీస్.. పిల్లలందరూ వెళ్లేటప్పుడు

## ప్రారంభమైన హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ 2024

హైదరాబాద్, మేజర్ న్యూస్; ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ (హెచ్ జెఎఫ్) యొక్క 16వ ఎడిషన్ నేడు హాల్ 4, హైటెక్స్ హైదరాబాద్లో ప్రారంభమైనది. హెచ్ జెఎఫ్2024 ను ఒక ప్రీమియర్ ఈవెంట్గా ఇన్ఫార్మా మార్కెట్స్, ఇండియా నిర్వహిస్తుంది. 2030 నాటికి రత్నాలు, ఆభరణాల ఎగుమతులను యుఎస్ 75 బిలియన్ డాలర్ల కు (రూ.6.2 లక్షల కోట్లు) పెంచాలనే భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యానికి ఇది మద్దతు ఇస్తుంది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమ ప్రారంభోత్సవం జె పరిమళ హనా నూతన్, ఐపీఎస్ , జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ (టిబిసి ); మహేందర్ తాయల్, హెచ్ జె ఎంఎ అధ్యక్షుడు; కైలాష్ చరణ్ జీ, జంట నగరాల జ్యువెలర్ అసోసియేషన్ అధ్యక్షుడు; జగదీష్ పర్షద్ వర్మ, తెలంగాణ బులియన్, జెమ్ జ్యువెలరీ ఫెడరేషన్ ప్రెసిడెంట్; ముఖేష్ అగర్వాల్, ఎగ్జిబిషన్ కన్వీనర్, హెచ్ జె ఎంఎ; పరస్మల్ రాంకా, తెలంగాణ పాన్ బ్రోకర్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు; అశోక్ షెర్మల్ జైన్, అధ్యక్షుడు, పాట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్; సచిన్ జైన్, రీజినల్ సీఈఓ వరల్డ్ గోల్డ్ కౌన్సిల్, ఇండియా; సుమేష్ వధేరా, మేనేజింగ్ డైరెక్టర్, ఏఓజె ; రాజేంద్ర జైన్, మేనేజింగ్



డైరెక్టర్, ఎస్ వి ఏ ఆర్ గ్రూప్; యోగేష్ ముద్రాస్, మేనేజింగ్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా; పల్లవి మెహ్రా, సీనియర్ గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా, పంకజ్ షెండే, గ్రూప్ డైరెక్టర్, ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా. సమక్షంలో ఘనంగా జరిగింది. భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వంలో లోతుగా పాతుకుపోయినది రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమ. ఇది వినియోగం మరియు ఎగుమతి రెండింటిలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. హైదరాబాద్ జ్యువెలరీ పెరల్ జెమ్ ఫెయిర్ వంటి ఈవెంట్లు ఈ రంగంలో భారతదేశం యొక్క నైపుణ్యాన్ని వెల్లడి చేస్తూనే ఉన్నాయి.. అని అన్నారు

## ఎన్డీఏ కూటమి విజయం దేశానికి గొప్ప మలుపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కిందికుంట వాకర్స్ అసోసియేషన్ సీతారాం కొండపల్లి మాస్టర్ ఆధ్వర్యంలో దేశంలో ఎన్ డి ఏ కూటమి రావడం ఇరు రాష్ట్రాలకు శుభ పరిణామం అని తెలియజేసినారు. ఈ సందర్భంగా వారు కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు మాట్లాడుతూ మళ్లీ ప్రధాని మోడీ గారి నాయకత్వంలో దేశం అద్భుతంగా ముందుకు వెళుతుందని అన్నారు. శాంతిభద్రతలతోటి సుభిక్షంగా దేశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చామల కిరణ్ రెడ్డికి అభినందనలు వెల్లువ



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన శుభ సందర్భంగా గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాతంగి యాదగిరి , జంగయ్య గౌడ్, గోపాల్ ముదిరాజ్ ,సోమనాథ్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'చిత్రాడ' కవితకు పురస్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః చిత్రాడ కిషోర్కుమార్(విజయవాడ)రాసిన 'మహాప్రస్థానానికి మరో మహదారి'కవిత్వం వాసా ఫౌండేషన్ నిర్వహించిన కవితల పోటీలో ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహాదారు ,రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి చేతులమీదుగా చిత్రాడ నగదు పురస్కారాన్ని అందుకున్నారు. 'చిత్రాడ'ను డా.కేవీ అభినందించారు. డా.వాసా ప్రకాశ్ ,కే.మీనాక్షి ఈ పోటీలను డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతిని పురస్కరించుకుని నిర్వహించారు. బహుమతులను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు.



కేవీ రమణారావుకు అరుదైన గౌరవం ః భారత్ ఆర్ట్స్ ,ఏబీసీ ఫౌండేషన్ అధినేత కేవీ రమణారావుసార్క్ జర్నలిస్టు ఫోరంలో పాల్గొన్నారు. నేపాల్డిప్యూటి ప్రైమినిస్టర్ నారాయణ్ ఖాజీ, నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారిలతో కలసి ఒకే వేదికను కేవీ రమణారావు , నసీరుద్దీన్, యుసుఫుద్దీన్లు పంచుకున్నారు. కేవీరమణారావును అతిథులు అభినందించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్

## 9న 'సుస్వరసుగుణ కళాభారతి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సుస్వర సుగుణకళాభారతి వ్యవస్థాపకులు డా.రవిమన్యు ఆధ్వర్యంలో లవకుశ సినిమా స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ వేడుక త్యాగరాయగానసభలో ఈనెల 9న మధ్యాహ్నం 1గం.–రాత్రి 9గం.వరకు ఈ సంబరాలు జరుగుతాయి.గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీ–వినయ్కుమార్ దంపతులను,అఖిల రాజేష్ దంపతులను, రంగనాథ్,స్వామి రెడ్డిలను ఈ కార్యక్రమంలో సత్కరించనున్నారు ఈ సందర్భంగా సినీసంగీత విభావరి ఉంటుంది

## హెచ్ 1 బి వీసాల పేరిట రూ 78 లక్షలకు టోకరా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వీసాల పేరిట అమాయకుల నుండి డబ్బులు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ' అనగా కెరియర్ సొల్యూషన్ ' సంస్థ ప్రతినిధులను గురువారం అరెస్టు చేసినట్టుగా నారాయణగూడ ఎస్సై షఫీ తెలిపారు. వివరాల్లోకెళ్తే.... గత నెల మే 22న శేరి లింగంపల్లి కి చెందిన సిహెచ్ సురేష్ తన భార్య హరిత హెచ్ 1 బి వీసా కోసం ఫేస్బుక్ ద్వారా హిమాయత్ నగర్ లోని అనగా కెరియర్ సొల్యూషన్ ను సంప్రదించారని తెలిపారు. ఈ విషయంపై సంస్థ చైర్మన్ శిల్పా దేశ్పాండే, ఎండి ప్రశాంత్ శర్మ తన భార్యకు హెచ్1 వీసాను తెప్పిస్తామని చెప్పి ఆమె వద్ద నుంచి రూ.7 లక్షలు వసూలు చేశారన్నారు. అనంతరం రోజులు గడుస్తున్న వీసా ఇవ్వకపోవడంతో తమ డబ్బులను రిఫండ్ చేయాలని వారిని కోరార న్నారు. రిఫండ్ చేసేందుకు ఒప్పుకున్న సంస్థ ప్రతినిధులు వారిని రోజుల తరబడి తిప్పుతూ... చివరకు ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారని తెలిపారు. జరిగిన మోసంపై వారు స్టేషన్ ను ఆశ్రయించగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ల సూచన మేరకు తాము రంగంలోకి దిగి జూన్ 6న ఇరువురిని అల్కాపురి లోని తమ అపార్ట్మెంట్లో అరెస్టు చేశామని తెలిపారు. ఈ మోసంపై వారిరువురిని లోతుగా విచారించగా, వీసాల పేరిట అనేక మందిని మోసం చేసి దాదాపుగా రూ. 78 లక్షలు కొట్టేసినట్టు తెలిసిందని అన్నారు. కేసును త్వరగా ఛేదించిన ఎస్సై షఫీ ఇతర పోలీస్ సిబ్బందిని ఏసిపి శంకర్ అభినందించినట్లు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్..శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవతో నేటి ఉత్సవ కార్యక్రమం మొదలైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు చేశారు ధ్వజారోహణం కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు.జె.ప్రభుదాస్ .దేవేందర్ రెడ్డి స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు ,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్యశర్మకు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్ ః సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు కళాస్రవంతి డా.దేవసేన ఆధ్వర్యంలో 42వ వార్షికోత్సవ వేడుకలు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త వశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మను ఘనంగా సత్కరించారు.రేణుక ప్రభాకర్ శిష్యబృందం చే కూచిపూడి నృత్యోత్సవం జరిగింది. డా.ఈదా శ్యామ్యూల్రెడ్డి,శ్రీకాంత్రెడ్డిలు అతిథులుగా పాల్గొన్నారు.

# అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు

# అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి కే. ఉపేందర్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్07): అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి కే. ఉపేందర్ తెలిపారు. 2024-25 సంవత్సరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు జిల్లాకు చెందిన లా గ్రాడ్యుయేట్ పూర్తిచేసుకుని బీ.సీ. కులాల కు చెందిన అభ్యర్థులు జూన్ 25 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 4 మంది అభ్యర్థులను ఎంపిక చేయబడుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రాష్ట్ర చట్టం కింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం లేదా కేంద్ర విద్యాలయం గ్రాంట్స్ కమిషన్ గుర్తించిన విద్యా సంస్థల నుండి లా డిగ్రీ పొంది ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థి వయసు జులై 23 నాటికి 23 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల, సంరక్షకుల ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి ఒక లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతం వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని ఆయన అన్నారు. అభ్యర్థులు గతంలో ఇటువంటి సౌకర్యం వినియోగించుకొని ఉండరాదని, బార్ కౌన్సిల్‌లో తమ పేరు నమోదు చేసుకుని ఉండాలని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్‌లో శిక్షణ పొందాలని, ఈ మూడు సంవత్సరాలకు గాను ఆర్థిక సహాయం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. శిక్షణ పొందు కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఉపకార వేతనం చెల్లించబడు తుందని ఆయన అన్నారు. అడ్వకేట్‌గా నమోదు చేసుకునేందుకు 585 రూపాయల రుసుమును చెల్లించబడుతుందని, అదేవిధంగా లా పుస్తకములు, ఫర్నిచర్ కొనుగోలుకు 3 వేల రూపాయలు చెల్లించబడుతుందని ఆయన అన్నారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లా న్యాయస్థానంలోని ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు అనుబంధం చేయబడతారని ఆయన తెలిపారు. జూన్ 10 నుండి జిల్లా వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చు అని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్, స్థానిక, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, లా డిగ్రీ ప్రొవిజినల్‌తో పాటు కౌన్సిల్ కన్సాలిడేట్ ధ్రువీకరణ పత్రాలతో జూన్ 25వ తేదీలోగా వికారాబాద్ కలెక్టరేట్‌లోని వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తుల సమర్పించాలని ఆయన తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బి.కృష్ణయ్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 07): తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మ దిన సందర్భంగాతాండూర్ పట్టణంలోని రోహితన్న స్వగృహ లో బీఆర్ఎస్ నాయకలు బి. కృష్ణయ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మ దిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేసి రక్తాదాన శిభిరం నిర్వహించారు. అనంతరం బద్రప్ప గుడిలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పంజుగుల. శ్రీశైల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి ఓ. విజయ్ కుమార్, యంగ్ లీడర్స్ జిల్లా అద్యక్షులు నిఖిల్ కిషోర్ తాండూర్ పట్టణపార్టీ అద్యక్షులు, అప్పు భై తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ రథోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జూన్ 07): తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ జాతర ఉత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. రథోత్సవంలో భాగంగా అమ్మవారికి కోత్లాపూర్ గ్రామంలోని నవీన్‌రెడ్డి ఇంటి నుంచి అమ్మవారిని పల్లకి ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో మహిళలు బోనాలతో దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. అనంతరం నైవేద్యం సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలో షిడేతో పాటు రథోత్సవంను ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఐదుచుట్లు ప్రదక్షణలు నిర్వహించారు. రేణుక' ఎల్లమ్మ అమ్మవారికి జై అంటు భక్తులు, యువకులు నినాదాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని అమ్మవారిని కోరారు. గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ ఈవో శేఖర్ గౌడ్తో పాటు నాయ కులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూ రు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి, మాజీ సర్పంచు బుడ్డెల్లి సాయిలు,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సందీప్రెడ్డి, నాయకులు జైదీప్రెడ్డి, నవీన్రెడ్డి, ప్రదీప్రెడ్డి, గోపాల్ ,సురేష్ తో పాటు యువకులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



యాలాల్, మేజర్ న్యూస్ (జూన్ 07): మండల పరిధిలోని పగిడిపల్లి ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో బడుల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని, పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు సూచించారు. శుక్రవారం పగిడిపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బడి విద్యపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు స్కూళ్లు ధీటుగా విద్యనందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తల్లిదండ్రులకు వివరించారు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే బడిలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రామలక్ష్మి, స్రవంతి,సద్గుణ,అంగన్వాడి టీచర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మోత్కుపల్లి గుట్టపై ఉన్న రేణుక ఎల్లమ్మ గుడి

# మాది అంటే మాది అంటూ రెండు గ్రామాల మధ్య తగాదా...

- గత మే 3న జరిగిన జాతరలో నాసన్పల్లి, మదన్ పల్లి గ్రామాల మధ్య కొట్లాట
- దేవాలయ పంచాదు

**సోమవారానికి వాయిదా**




కోటపల్లి,మేజర్‌న్యూస్( జూన్ 07): గత వందల సంవత్సరాల ప్రఖ్యాతి గాంచిన దేవాలయం మోతుపల్లి గుట్టపై వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం చరిత్ర ఎంతో అద్భుతం. ఈ దేవాలయ స్థలం మాది అంటే మాది అంటూ నగసన్పల్లి, మదన్పల్లి గ్రామవాసులు గత సంవత్సరాలుగా కొట్లాడుకుంటూ వస్తున్నారు. చినికి చినుకి వాన పెద్దదైనట్టు గత నెల మే 3న మోతుకుపల్లి గుట్టపై వెలసిన రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద పెద్ద ఎత్తున జాతర సంబరాలు జరిగాయి. అక్కడ జరిగిన జాతరలో రెండు గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు ఈ స్థలం మాది మా స్థలంలో దేవాలయం ఉందంటూ కొట్లాడుకున్న పంచదు పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. గతం నుంచి కొట్లాడుతున్న కొట్లాటను శాశ్వత పరిష్కారం కోసం శుక్రవారం స్థలం వద్దకు రెవెన్యూ, పోలీసు, ఫారెస్ట్ శాఖల అధికారులు చేరుకుని ఈ దేవాలయ స్థలం శివారు ఏ గ్రామానికి చెందినది అని నిర్ధారించేందుకు జిల్లా సర్వేరు తో సర్వేను చేపట్టారు. సర్వేలో మూల రాళ్లు సరిగ్గా లేక సర్వేను పూర్తిస్థాయిలో చేయలేకపోయారు. ఆర్డీవో వాసు చంద్ర సోమవారం నాడు శాటిలైట్ సర్వే తో ఈ దేవాలయ స్థలం ఏ గ్రామానికి చెందినది నిర్ధారించి శాశ్వత పరిష్కారం చూపుతామని రెండు గ్రామాల వారికి హామీ ఇవ్వడంతో ఇరువు గ్రామాల వ్యక్తులు శాంతించారు. ఈ సర్వే కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, కోటపల్లి తాసిల్దార్ ఆశాజ్యోతి, వికారాబాద్ డీస్పీ,సీఐ, కోటపల్లి ఎస్సై స్రవంతి, ఫారెస్ట్ శాఖ అధికారులు, నాసన్పల్లి, మదనపల్లి గ్రామవాసులు ఉన్నారు.

# ప్రభుత్వ డైట్, ప్రైవేటు డి.ఇఎల్.ఇడి

# ప్రవేశాలకై దరఖాస్తులు చేసుకోవాలి

- వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ కె.రామాచారి




వికారాబాద్,మేజర్ న్యూస్(జూన్ 07): ప్రభుత్వ డైట్, ప్రైవేటు డి.ఇఎల్.ఇడి కళాశాలలో ప్రవేశాలకై జూన్ 6 నుండి జూన్ 30 వరకు దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ కె.రామాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 రెండు సంవత్సరముల డి.ఇఎల్ కోర్సు తెలుగు,ఇంగ్లీషు, ఉర్దూ మీడియాల లో చేరడానికి ఆన్ లైన్‌లో అప్లికేషన్‌లు సమర్పించుకోవలసిందిగా ఆయన తెలిపారు.ఆన్ లైన్ ప్రవేశ పరీక్ష జూలై 10న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి పరీక్ష కంప్యూటర్ బేస్డ్ ( ఆన్ లైన్ మోడ్) ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇట్టి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో ఓసి, బిసి అభ్యర్థులు 50 శాతం మార్కులతో అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆయన అన్నారు. అభ్యర్థులు సెప్టెంబర్ 1,2024 నాటికి 17 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని ఆయన అన్నారు. పూర్తి వివరాలకోసం hhttp://deecet.cdse.telangana.gov.in. వెబ్ సైట్‌లో చూసుకోవాల్సిందిగా డైట్ ప్రిన్సిపాల్ రామాచారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఫీనిక్స్ పక్షిలా పైకి లేద్దాం...

- నాపై నమ్మకంతో ఓట్లేసిన ప్రజలకు, పని చేసిన కార్యకర్తలకు థ్యాంక్స్
- పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటా...
- చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి స్పష్టం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జూన్ 07)ః ఇటీవల జరిగిన చేవెళ్ళ లోక్‌సభ ఎన్నికల్లో తనకు ఓటేసిన ప్రతి ఒక్కరికీ తన కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇతర నాయకులకు చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, పదవులు ఉన్నా లేకున్నా తన ప్రజా సేవ ఆగదని చెప్పారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ళ గడ్డ మీద కాంగ్రెస్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించామని తెలిపారు. అయితే, ఎన్నికల ఫలితం తమ అంచనాలకు భిన్నంగా వచ్చిందని అన్నారు. కాగా ఈ ఎన్నికల్లో తన కోసం పని చేసిన కార్యకర్తలందరికీ తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.గత రెండు మూడు నెలల పాటు సాగిన ఎన్నికల మహత్తర పోరాటంలో చేవెళ్ల ప్రజల తీర్పును తాను నిండు మనసుతో గౌరవిస్తున్నట్లు చెప్పారు. ఎప్పటిలాగే అభివృద్ధి, అందుబాటు అనే నినాదంతోనే చేవెళ్ల ప్రజల మధ్యే ఉంటూ నిరంతరం ప్రజాసేవలో భాగం అవుతానని చెప్పారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ కార్యకర్తలు, తన శ్రేయోభిలాషులు ఎవరూ చింతించాల్సిన పని లేదని, ప్రజలకు మరింత చేరువు అయ్యేందుకు కృషి చేయాలని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మనమంతా కష్టబడి ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు ఫీనిక్స్ పక్షి మాదిరి కింద నుంచి పైకి వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అయితే కొన్ని వ్యక్తిగత పనుల



నిమిత్తం తాను వారం రోజుల పాటు అందుబాటులో ఉండటం లేదని, వారం తర్వాత ప్రజా సేవలో నిమగ్నం అవుతానని ఆయన చెప్పారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు



కేసీఆర్‌తో మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్07)ఃరాష్ట్ర మాజీ సీఎం,బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సభితా ఇంద్రారెడ్డి,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,జిల్లాకు చెందిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పి.కార్తీక్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు కేసీఆర్‌తో చేవెళ్ల ఎంపి స్థానం ఓటమి,భవిష్యత్తు రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించాలి

- ఈ నెల 10లోగా యూనిఫామ్‌లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి
- మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే తయారు చేయబడిన స్కూల్ యూనిఫామ్‌లను హెచ్‌ఎంలకు అందించిన కలెక్టర్



కలెక్టర్‌కు యూనిఫామ్‌లు అందజేస్తున్న మహిళ స్వయం సంఘాల ప్రతినిధులు.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జూన్ 07)ః స్కూల్ యూనిఫామ్‌లను విద్యార్థులకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే తయారు చేయబడిన స్కూల్ యూనిఫామ్ (ఏకరూప దుస్తులు) లను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను మహిళా సంఘాలు మంచి నాణ్యత, డిజైన్ తో తయారు చేశారన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను ఆయన అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్ లలో మార్పులు చేర్పులు ఉంటే సరిచేయాలని ఆయన సూచించారు. జిల్లాలో యూనిఫామ్ ల తయారీకి కోటి 20 లక్షల రూపాయలు కుట్టు కూలి కింద ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల 10 వ తేదిలోపు యూనిఫామ్ లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, అడిషనల్ డిఆర్డిఓ సరోజ, డిపిఎం లు రామ్ మూర్తి, నర్సింలు, జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక వైపే పట్టభద్రులు

- ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ఘన విజయం
- తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి
- ఎమ్మెల్సీ ఎన్నికల తుంగతుర్తి నియోజకవర్గ ప్రచారంలో తుంగతుర్తి రవి సక్సెస్
- తీన్మార్ మల్లన్న విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 07)ః ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు క్షణక్షణం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి నుండి తన ఆదిపత్యాన్ని ప్రదర్శిస్తూ భారీ మెజార్టీతో విజయకేతనాన్ని ఎగరేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు మద్దతుగా తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ప్రచార బాధ్యతలు చేపట్టిన పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన నేపథ్యంలో తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలవడం చాలా సంతోషకరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు యువకులకు తీన్మార్ మల్లన్న ఎల్లప్పుడూ అండగా ఉంటాడని, గత నెల రోజులుగా తీన్మార్ మల్లన్న విజయం కోసం నిరంతరం కృషి చేసిన తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలకు,భారీ మెజార్టీతో గెలిపించిన పట్టభద్రులకు,తనతో పాటు తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటించిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులకు,మల్లన్న విజయంలో తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు పని చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జూన్ 07)ః గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవా రం ఆయన కలెక్టరేట్ లోని సమావేశ మందిర ంలో జూన్ 9న నిర్వహి ంచే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారులు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా, అతి



జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రూట్ అధికారులు తమ లోకేషన్లను ముందస్తుగానే చూసుకోవాలని, శాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరిం టెండెం ట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించేం దుకు సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయను. పరీక్ష సమయ ంలో ఏలాంటి తప్పులు జరిగిన సంబంధిత అధికా రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ రాజేష్ ఉన్నారు.

# ఈనెల 10 నుంచి.. ప్రజావాణి




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 07) : ఈ నెల 10 నుంచి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ వెంకట గోపాల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 10 సోమవారం నుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి జరుగుతుందని, ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో తెలియజేయాలని కమిషనర్ చెప్పారు. ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.